సూర్య 18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 19, జనవరి 2025 పేజీలు - 8

# ప్రజావాణి రద్దు



## కలెక్టర్ హనుమంతు రావు

భువనగిరి కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే జరుగుతున్న నేపథ్యంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంను రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. జిల్లాలో నాలుగు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు కోసం సర్వే నిర్వహిస్తున్న సందర్భంగా నిర్వహించే ప్రజావాణి ని రద్దు చేయడం జరిగిందని ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించగలని, సర్వే కోసం వస్తున్న అధికారులకు అందుబాటులో ఉండడం కోసం ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.



### 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల

# ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలి

### శకటాలు, స్టాల్స్ ఏర్పాటు..

### ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

సూర్యాపేట (కలెక్టరేట్), మేజర్‌న్యూస్ ః 76వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. శనివారం ఐడిఓసి ప్రధాన సమావేశ మందిరం నందు జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 76వ గణతంత్ర వేడుకలను స్థానిక పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించుటకు అధికారులు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకొని సమన్వయంతో ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయుచున్న 6 గ్యారంటీ పథకాల ప్రచారంపై, ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల పై స్టాల్స్, శకటాలు, విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, అధికారులకు, సిబ్బందికి ఉత్తమ ప్రశంసా పత్రాలు ఇచ్చుటకు గాను సంబంధిత శాఖాధిపతులు తమ సిబ్బంది పేర్లను 21వ తేదీ కల్లా పంపించాలన్నారు. మున్సిపల్ శాఖ త్రాగునీరు, శానిటేషన్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏఆర్ జనార్ధన్ రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### మహిళా ఉద్యోగులు స్వేచ్ఛగా

# తమ పనులను చేసుకునే విధంగా ఉండాలి

### అందరికి పోష్ యాక్ట్-23 గురించి అవగాహన పరచాలి

### అంతర్గత ఫిర్యాదుల కమిటి ఏర్పాటు ః జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్





సూర్యాపేట (కలెక్టరేట్), మేజర్‌న్యూస్ ః జిల్లాలో పనిచేసే మహిళలపై ఎలాంటి లైంగిక వేధింపులకు గురి అయిన వారు అంతర్గత ఫిర్యాదుల కమిటికి ఫిర్యాదు చేయవచ్చని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరిగిన పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ నిషేధ పరిష్కార చట్టంపై జిల్లా సమైక్య మహిళలకు మండల సమైక్య మహిళలకు ఎన్జీవోలకు మహిళా ఉద్యోగులకు మహిళా శిశు సంక్షేమ శాఖ లోని మహిళా సాధికారత కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు స్వేచ్ఛగా తమ ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాలన్నారు. పదిమంది కంటే ఎక్కువ ఉద్యోగులు ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు, సంఘటిత, అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న చోట మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు నిరోధించడానికి మహిళలు ధైర్యంగా వారి పనులు వారు చేసుకోవడానికి అంతర్గత ఫిర్యాదుల కమిటిలు ప్రతిశాఖ అధికారి, హోటల్స్, షాపింగ్‌మాల్స్, ప్రైవేట్ హాస్పిటల్స్ అన్ని కూడా కమిటిలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 10 మంది కంటే తక్కువ ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో చెందినవారు ఎలాంటి వేధింపులు జరిగిన జిల్లా స్థాయిలో ఉన్న స్థానిక ఫిర్యాదుల కమిటిలో ఫిర్యాదు చేసుకొనవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ శ్రీవాణి మాట్లాడుతూ మహిళ ఉద్యోగి ఇష్టానికి వ్యతిరేకంగా ఉండే ఎటువంటి లైంగిక చర్య అయిన పని ప్రదేశాలలో లైంగిక వేధింపులు కిందకి వస్తుందని అన్నారు. మహిళలు తమ ఫిర్యాదులను అంతర్గత ఫిర్యాదులు కమిటికి అందజేయాలని తెలిపారు. వేధింపులకు గురైన మహిళల దరఖాస్తులను 90 రోజులలో ఐసి కమిటి మెంబర్లు పరిష్కరించడం జరుగుతుందన్నారు. అంతర్గత ఫిర్యాదుల కమిటి ఉండి (ప్రభుత్వ, ప్రైవేటు) అధికారి ద్వారా జరిగిన లైంగిక వేధింపులకు గురైన ఎడల స్థానిక ఫిర్యాదుల కమిటికి ఫిర్యాదు చేసుకోవచ్చన్నారు. వేధింపులకు గురైన మహిళ మూడు నెలల కాలంలోపు ఫిర్యాదు చేసుకోవాలని వివరించారు. జిల్లాలో ఉన్న ఎన్జీవోలు

మిగతా 2లో

# శోభాయమానంగా శ్రీవారి వసంతోత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటే శ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛార ణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. దేవాలయంలోని శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు, పసుపు,సుగంధ ద్రవ్యాలతో వేదమంత్రోచ్ఛారణలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులు సమర్పించారు. ఉదయం 10:30లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహి తుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛా రణలతో శ్రీ స్వామివారికి మంగళహారతులు సమర్పించారు భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.

# నిత్య కళ్యాణంలో పాల్గొన్న భక్తులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మినరసింహస్వామి పుణ్యక్షేత్రంలో శనివారం భక్తులు స్వామివారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు కళ్యాణంతో పాటు సుదర్శన నరసింహ హోమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచ నారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హోమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచరాత్ర ఆగమశాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన తదుపరి 9:45 నిమిషములకు ద్వారబంధన.

# ప్రతి ఒక్కరికి ఉచిత కంటి వైద్య శిబిరం

## కొంపల్లి రామలింగేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ వెదిరే విజయేందర్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : కంటి సమస్యలతో బాధపడే ప్రతి ఒక్కరికి ఉచిత కంటి వైద్య శిబిరం సువర్ణ అవకాశం లాంటిదని కొంపల్లి రామ లింగేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ వెదిరే విజయేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మునుగోడు సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ మునుగోడు, చండూరు, ఘటుప్పల్ మండలాల ప్రజలు ఆదివారం ఉదయం 9 గంటలకు మునుగోడు మండల కేంద్రంలోని ఎంఎల్‌ఏ క్యాంప్ కార్యాలయంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి, ఫీనిక్స్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు నిర్వహించబడుతుంది అని తెలిపారు. అన్ని గ్రామాల నుండి ప్రజలు వైద్య శిబిరానికి రావడానికి ఉచిత రవాణా సౌకర్యం కల్పించడం చాలా సంతోషకరం అన్నారు. కంటి పరీక్షల అనంతరం ఉచిత కంటి ఆపరేషన్ సౌకర్యం కూడా ఉన్నదని ప్రజలకు సూచించారు. వైద్య శిబిరానికి వచ్చే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకొని రావాలని కోరారు. ప్రజలు కంటి చూపుతో బాధపడవద్దనే లక్ష్యంతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కోమటి రెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేయడం చాలా అభినందనియమని అన్నారు. అందుకు మునుగోడు మండల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

# పబ్బు రాజు గౌడ్ జన్మదినం పురస్కరించుకొని అనాధాశ్రమంలో అన్న ప్రసాద వితరణ



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అత్యంత సన్నిహితులైన కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ జన్మదిన పురస్కరించుకొని మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు లింగస్వామి గౌడ్, సుర్వి మహేష్ ఆధ్వర్యంలో స్థానిక అమ్మానాన్న అనాధాశ్రమంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరమశివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరంఅనాధలకు, వృద్ధులకు అన్నప్రసాద వితరణ చేశారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... భవిష్యత్తులో వారికి అత్యున్నత పదవులు అధిరోహించాలని భగవంతుడు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నరసింహ, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ భార్గవ్ స్థానిక కౌన్సిలర్లు బొడిగె అరుణ బాలకృష్ణ, బాబా షరీఫ్ ఆ పార్టీ నాయకులు మొగుదాల రమేష్ గౌడ్, బొబ్బిళ్ళ మురళి, ఊదరి నరసింహ, మహేష్ మాధగోని శేఖర్, బొంగు జంగయ్య,జానీ బాబు, గౌస్ ఖాన్, రాజు నాయకులు పాల్గొన్నారు.

# తమ పనులను చేసుకునే విధంగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

అందరూ జిల్లా మహిళా సమైక్యలు కూడా మహిళా చట్టాలపై మహిళలందరికి అవగాహన కల్పించాలని సూచించారు. మహిళలకు, వికలాంగులకు, పిల్లలకు ఉచిత న్యాయ సేవలు అందించబడతాయని దానికి టోల్‌ఫ్రీ నెంబర్ 15100 ఫోన్ చేయవచ్చని చెప్పారు. విద్యార్థినీలు, అమ్మాయిలు తెలియని వ్యక్తులతో అస్సలు మాట్లాడవద్దని, సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ సమాచారాలకు సమాధానం ఇవ్వవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ నరసింహారావు, ఏసీడీపీఓ రూప, స్థానిక ఫిర్యాదుల కమిటి చైర్మన్ శిరీష, సభ్యులు లత, అనసూయ, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ చైతన్య నాయుడు, జండర్ స్పెషలిస్టులు రేవతి, వినోద్, తేజస్విని, క్రాంతి, సఖి సిబ్బంది, ఎన్జీవోలు, డిఎల్ఎస్ఏ సభ్యులు పాల్గొన్నారు.

# వజ్ర తేజ మిల్లు నుంచి ఫీల్ పింగ్స్ దేశానికి బియ్యం ఎగుమతి

## నాణ్యత పరిశీలించిన ఆ దేశ అధికారులు

## తెలంగాణ నుంచి ఇతర దేశాలకు బియ్యం ఎగుమతి చేయడం గర్వకారణం

## రాష్ట్ర మిల్లర్స్ అధ్యక్షులు గంపా నాగేందర్





హాలియా, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇక్కడ పండించిన 1010,1064 రకం వడ్లను బియంగా మార్చి లక్ష టన్నుల బియ్యాన్ని ఫీల్ పింగ్స్ దేశానికి ఎగుమతి చేయటానికి ఆదేశ ప్రభుత్వంచే తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం చేసుకోవడం జరిగినది. ఒప్పందంలో భాగంగా ఇక్కడ నుంచి బియ్యం ఎగుమతి చేయటానికి ఆ దేశాన్ని అధికారులు తెలంగాణలో పెద్ద పరిశ్రమ అయినా వజ్ర తేజ రైస్ క్లస్టర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు విచ్చేసి ఇక్కడ ఆ రకం బియ్యాన్నికి వారు స్వయంగా టెస్ట్ మిల్లింగ్ నిర్వహించారు. ఎగుమతికి ఎగుమతికి బియ్యం ఉండాల్సిన పారామీటర్స్‌ను చెక్ చేసుకుని స్వయంగా వారు ఆ బియ్యాన్ని వండించి రుచిని వాసనను చూచి పరిశీలించారు. ఎగుమతికి కావాల్సిన క్వాలిటీ ఉన్నదని వారు తృప్తి చెందారు. ఇదే విధంగా ఎగుమతి చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ అధికారులకు సూచించారు. అయితే మిల్లర్స్ సిఎంఆర్ కింద అప్పగించే బియ్యంలో 25 శాతం రా రైస్ బియ్యంలో నూకలు కల పాల్ సింగ్ ఉండంగా ఫీల్ పింగ్స్ దేశానికి ఎగుమతి చేసే బియ్యంలో ఐదు శాతం మాత్రమే నూకలతో ఎగుమతి చేసే ఒప్పందం ఉన్నది. అయితే మిల్లర్లు నూకల నష్టపరిహా రం చెల్లించాల్సిందిగా ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. దీనిపై ఇంకా తుది నిర్ణయం జరగలేదు. ఈ సందర్భంగా ఇక్కడకు వచ్చేసిన రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గంప నాగేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుంచి ఇతర దేశాలకు బియ్యం ఎగుమతి చేయడం గర్వకారణమని భారత దేశంలో కూడా తెలంగాణ నుంచే అది జరగడం సంతోషం పరుస్తున్నారు లక్ష టన్నుల ప్రభుత్వం ఫీల్ పింగ్స్ దేశానికి ఎగుమతి చేయడానికి ఒప్పందం చేస్తుందని అందులో భాగంగా మొదటి దశలో 40,000 టన్నుల బియ్యాన్ని అటు తరువాత 60 వేల టన్నుల బియ్యాన్ని కాకినాడ పోర్ట్ ద్వారా ఎగుమతి చేయనున్నట్లు తెలిపారు. ఒకవైపు రైతులు పండించిన ధాన్యాన్ని కి గిట్టుబాటు ధర రావటానికి మిల్లింగ్ పరిశ్రమలను కాపాడటం పట్ల సీఎం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి కమిషనర్ చౌహన్ చూపిన చొరవ హర్షనీయమని అన్నారు. అనంతరం ఫీల్ పింగ్స్ రాష్ట్ర పౌరసరఫరాల అధికారులను వజ్ర తేజ యాజమాన్యం శాల్వాలతో ఘనంగాసన్మానించారు. ఈ టెస్ట్ మీల్లింగ్ లో జి ఎం మార్కెటింగ్ భాస్కర్ రావు. బిజీఎం ప్రోక్యుర్మెంట్ రాఘువేంద్ర. క్యూసీలు సైదులు. మల్లారెడ్డి. విజయ భూషణ్. నలగొండ డిఎం హరీష్. రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ వడ్డే మోహన్ రెడ్డి. జగిత్యాల జిల్లా అధ్యక్షులు నవీన్, నల్గొండ జిల్లా రైస్ మిల్లర్స్ గౌరవ అధ్యక్షులు వజ్రతేజ ఎండి చిట్టిపొల్లి యాదగిరి, హాలియా సెక్రెటరీ పేలపూడి బాలకృష్ణ, డైరెక్టర్లు చిట్టిపొల్లు వెంకటేశ్వర్లు, రమేష్, యశ్వంత్, రంజిత్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : భువనగిరి పార్లమెంట్ టిడిపి కన్వీనర్ ఎండి షరీఫ్ ఆధ్వర్యంలో మండలంలోని కమ్మగూడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షుడు దోమల వెంకన్న, పుప్పాల యాదయ్య, మార్నేని విజయరాజు, గొల్లపూడి శివ, జనార్దన్, దామెర శ్రీను పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్‌కు సన్మానం



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నియామకమైన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ బషీర్‌ను 34 వార్డులో గంధం పాండు ఆధ్వర్యంలో పలువురు శనివారం గాంధీనగర్, హరిజనవాడలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బషీర్ మాట్లాడుతూ తనకు వచ్చిన ఈ పదవితో అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యంగా పేదలకు తన శక్తి వంచన లేకుండా సేవ చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా బషీర్‌ను పలువురు అభినందిస్తూ శాలువాలు, పూల బొకేలు అందజేసి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంధం రంగయ్య, కుడుముల చిన్న వెంకయ్య, కాంపాటి పుల్లయ్య, చింతాబాబు, గంధం రామకృష్ణ, కలకొండ గోపయ్య, కత్తి సైదులు, కాంపాటి శ్రీను, కర్ల కాంతయ్య, కుడుముల వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి నరసింహారెడ్డి ఆర్థిక సాయం



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని యరగండ్లపల్లి గ్రామానికి చెందిన తంజావూరు రాజు ఇటీవలి మృతిచెందారు. విషయం తెలుసుకున్న సామాజిక కార్యకర్త కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పులిమామిడి నరసింహా రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సహాయంగా పదివేల రూపాయలు మృతుడి భార్యకి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నిమ్మరజు రమేష్, పుప్పాల పెద్ద యాదయ్య,మాడెం జంగయ్య ,పుప్పాల చిన్న యాదయ్య, బొమ్మిడి యాదిరెడ్డి, వల్లముల వెంకటేష్, బచ్చునగోని లింగం తదితరులు పాల్గొన్నారు.

# సెటివిన్ సంస్థ ద్వారా ఉద్యోగ అవకాశాలు

## ఎం.సరిత



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని సెట్విన్ సాంకేతిక శిక్షణ సంస్థ ద్వారా నిరుద్యోగులకు, యువతకు స్వయం ఉపాధి కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని సెట్విన్ శిక్షణ సంస్థ ఇన్చార్జ్ ఎం.సరిత తెలిపారు. నిరుద్యోగ యువతీ, యువకులకు టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, ఎంఎస్ ఆఫీస్, ఎలక్ట్రీషి యన్, కంప్యూటర్, ప్లంబర్, సెల్ రిపేరింగ్‌లలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. కోర్సులను బట్టి మూడు నెలల నుంచి సంవత్సరం పాటు శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. సాయంత్రం వేళలో వర్కింగ్ టీచర్స్ కు టీచర్ ట్రైనింగ్ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కోర్సులు పూర్తిచేసిన తర్వాత స్వయం ఉపాధి పొందవచ్చని, తమ సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళాలు కూడా నిర్వహిస్తామని పేర్కొన్నారు. జిల్లాలోని నిరుద్యోగులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నల్గొండ పట్టణంలోని దేవరకొండ రోడ్‌లో గల ప్రతీక్ రెడ్డి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల పక్కనగల సెట్విన్ సెంటర్‌లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు 9705041789 సెల్ నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

# మతిస్థిమితం లేని వ్యక్తిని ఆశ్రమం తరలింపు



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః మతిస్థిమితం లేని వ్యక్తిని చివ్వెంల ఎస్సై వి మహేష్ ఆదేశాల మేరకు ఆటో యూనియన్ సభ్యులు చౌటుప్పల్‌లోని అమ్మనాన్న ఆశ్రమంకు తరలించిన సంఘటన శనివారం సూర్యాపేట పట్టణ సమీపంలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళ్తే... సూర్యాపేట జిల్లా కేంద్రంలో గత సంవత్సరం నుంచి రిలయన్స్ పెట్రోల్ బంక్ వద్ద మతిస్థిమితం కోల్పోయి వరిబీజంతో బాధపడుతూ ఎటుపోలేని పరిస్థితిలో ఉండి చెట్టు కింద నివసిస్తూ దారిన పోయేవారు ఇచ్చిన ఆహారంతో పూట గడుపుకుంటూ అవస్థతో ఉన్న వ్యక్తి దీనిస్థితిని చూసి ఎస్సై, హెడ్ కానిస్టేబుల్ సూచనల మేరకు దురాజుపల్లి ఆటో యూనియన్ సభ్యులు తమవంతుగా ఆశ్రమంకు తరలించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు నాగుల్‌పాష, తన్నీరు వెంకట్, నల్లబోతుల బాలరాజు, షేక్ షబ్బీర్, షేక్ ఫిరోజ్, ఎస్‌కె నజీర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

# మంచి నీళ్ల మోటార్‌ను ఎత్తుకెళ్లిన దుండగులు

## స్టేషన్ పిర్యాదు ఇచ్చిన స్కూల్ ప్రధానోపాధ్యాయులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతి రోజు ఉపయోగపడే మంచి నీళ్ళ మోటార్‌ను ఎత్తుకెళ్లిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శనివారం కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది, అలయ కమిటీ చైర్మన్ వేదిరే విజయేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గత కొంత కాలంగా స్కూల్ ఆవరణలో పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులు మంచి నీళ్ళ కోసం సంపులో ఓపెన్ వెల్ మోటార్‌ను ఉపయోగిస్తున్నామని తెలిపారు. శుక్రవారం మంచి నీళ్ళు లేవని అట్టి మోటార్ ఆన్ చేయమని స్కూల్ ప్రిన్సిపాల్ ఆటెండర్‌ను ఆదేశించారు. కానీ అట్టి మోటార్ నడవటం లేదని మంచి నీళ్లు రావడం లేదని అతని తెలుపగా అందులో రోజు నడుస్తున్న మోటార్ లేకపోవడంతో అందరూ అవాక్కయ్యారు. గతంలో ప్రైమరీ స్కూల్‌లో కూడా ఈలాగే దొంగతనం జరుగుగగా రూ.18,000/- రూపాయలతో మోటార్ పైపులను వెదిరే పూలమ్మ ఫౌండేషన్ ద్వారా స్కూల్‌కి అందించి పాఠశాల దాహార్తిని తీర్చమని ఆలయ కమిటీ చైర్మన్ వేదిరే విజయేందర్ రెడ్డి అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి, పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం వేదిరే పూలమ్మ కృషి చేస్తుంటే పాఠశాలల్లో మంచి నీళ్ళ మోటార్ ఎత్తుకెళ్లడం పిరికి పందల చర్య అన్నారు. వెంటనే దుండగులను పట్టుకొని కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇట్టి విషయంపై స్కూల్ ప్రిన్సిపాల్ స్థానిక పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేశారు.

# కొండగడపలో విషాదఛాయలు

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మహారాష్ట్ర రోడ్డు ప్రమాదంలో మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన నలుగురు మృత్యువాత పడగా శనివారం వారి అంత్యక్రియలను గ్రామంలో అశ్రునయనాల మధ్య నిర్వహించారు. ఒకే కుటుంబానికి చెందినవారు కావడంతో గ్రామంలో, కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. శ్యాంశెట్టి ప్రేమలత, తౌనుపునూరి ప్రసన్న లక్ష్మి, ఆమె పెద్ద కుమార్తె అక్షిత, ఆరు నెలల చిన్నారి వైద్విక్ అంత్యక్రియలు ముగిశాయి. మరో ముగ్గురు ఔరంగాబాద్ ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నట్లు బంధువులు తెలిపారు. పలువురు నాయకులు, పెద్దలు సందర్శించి సంతాపం వ్యక్తం చేశారు.

# అవకతవకలు పాల్పడిన్నట్టు రుజువు చేస్తే దేనికైనా సిద్ధం

## నార్మూల్ మాజీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి వివరణ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తమ రెండేళ్ల ఏలాంటి అవకతవకలకు చోటు లేకుండా నార్మూల్ సంస్థను లాభాలు చేకూర్చే విధంగా కృషి చేశామని, తమ పాలకవర్గం అవకతవకలు పాల్పడిన్నట్లు రుజువు చేస్తే దేనికైనా సిద్ధమేనని నార్మూల్ మాజీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుత నార్మూల్ చైర్మన్ గూడిపాటి మధుసూదన్ రెడ్డి అవగాహన లేక విమర్శిస్తున్నారని అన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేవలం నార్మూల్ సంస్థ స్తిరాస్తులకు విక్రయించేందుకే చైర్మన్ పదవి చేజిక్కించుకున్నాడన్న అనుమానం వస్తోందన్నారు. సంస్థలో 25 ఏళ్లు కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్న ఉద్యోగులను కాపాడుకునేందుకు వారిలో 180 మంది ఉద్యోగులను ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిబంధనల ప్రకారమే పర్మినెంట్ చేశామన్నారు. తమ హాయాంలో రూ.12 కోట్లలో రూ.6 కోట్లతో పెరుగు ప్లాంట్, నూతన బ్రాయిలర్స్తో పాటు నార్మూల్ భవనాన్ని సుందరీకరించామన్నారు. మిగతా రూ.6 కోట్లతో రోజుకు ఆదనంగా 60 వేల లీటర్ల పాలకు కట్టివ్వడంతోపాటు స్కిన్ మిల్క్ విక్రయాలకు వాడామన్నారు. రైతులకు లీటరుకు రూ. 5 బోనస్ ను కల్పించేందుకు వాడామని అన్నారు. మీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం పాల క్రయ, విక్రయాలు తగ్గింద న్నారు. రైతులకు లీటరుకు రూ. 1.50 తగ్గించారన్నారు. గతంలో రోజుకు 95 వేల పాలను విక్రయించినా సంస్థ నష్టాలో ఉంటే ప్రస్తుతం కేవలం 35 వేల లీటర్ల విక్రయిస్తే సంస్థ ఎలా నడిపిస్తారో చెప్పాలన్నారు. ఆడిట్ రిపోస్టు చూపించి ప్రభుత్వానికి రూ.45 లక్షల టాక్స్ కట్టకపోతే యాక్సిక్ బ్యాంకు లో రూ. 25 కోట్ల ఓడి ఉండదన్నారు. ఓడీని కాపాడుకునేందుకు మాత్రమే టాక్స్ కట్టాల్సి వచ్చిందని చెప్పారు. కనీస జ్ఞానం లేకుండా నార్మూల్ సంస్థను ఎలా నడిపించాలని భావిస్తు న్నారో అర్థం కావడం లేదన్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు సంస్థ ఎండీని అడిగితే చెబుతారని గుర్తు చేశారు. రూ.50 కోట్ల లోటు బడ్జెట్తో సంస్థ కొనసాగుతుందని నూతన ఎన్నికైన జనరల్ బాడీ తొలి సమావేశంలో చెప్పాన న్నారు. నష్టాల్లో ఉన్న సమయంలో సంస్థను ఎలా కొనసాగిస్తున్నారో చెప్పాలన్నారు. పదేళ్ల కాలంలో అప్పటి కాంగ్రెస్ పార్టీ నాయకులు సైతం నార్మూల్ చైర్మన్ గా వ్యవహరించారన్నారు. కేవలం టీఆర్ఎస్ పార్టీ శ్రేణులను మాత్రమే విమర్శించడం తగదన్నారు. విమర్శించాలని భావిస్తే అందరి పేర్లను బహిర్గతం చేయాలన్నారు. తాము అధికారంలోకి వస్తే ప్రభుత్వం నుంచి రూ.30. కోట్ల గ్రాంట్ను తీసుకు వస్తామని హామీనిచ్చి, అధికారంలోకి రాగానే ప్రభుత్వం నుంచి గ్రాంట్ రావని మాట మార్చడం పాడి రైతులను మోసం చేసిన్నట్టేనని అన్నారు. పాత బిల్లులను ఇస్తామని చెప్పి ఇప్పటికి నాలుగు నెలలు గడుస్తున్నా బిల్లులను పెండింగ్లో పెట్టడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రాంట్స్ తీసుకురాని, నీకు సంస్థ భూములను విక్రయించే అర్హత లేదన్నారు. దమ్ముంటే ఒక ఏడాది పాటు నష్టాలు లేకుండా సంస్థను కొనసాగించి, చూపాలన్నారు. అలా కొనసాగిస్తే భూములను విక్రయించేందుకు సహకరిస్తామని చెప్పారు. మా పాలనలో చేపట్టిన అభివృద్ధి. ఖర్చు ఆదారాలతో సహా వివరణ ఇచ్చేందుకు సిద్దమేనని అన్నారు.

# నెల్లికంటి పార్వతమ్మకి నివాళులర్పించిన క్యామ మల్లేష్

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని వెలగలగూడెం గ్రామానికి చెందిన సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాతృమూర్తి నెల్లికంటి పార్వతమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంటు ఇంచార్జ్ క్యామ మల్లేష్ శనివారం ఆమె చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించి నెల్లికంటి సత్యంనీ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి నీల వెంకటేష్, దుడుకు లక్ష్మీనారాయణ, మిర్యాల యాదగిరి, యాదవ విద్యావంతుల వేదిక జిల్లా నాయకులు బెల్లి నాగరాజు యాదవ్ పాల్గొన్నారు.



# ఎవరి స్వలాభం కోసం డిప్టేషన్, డిప్రెషన్‌తో ఎవరికి ప్రయోజనం

## డిఇఒకు లాభమేంటి.. అక్రమ డిప్రెషన్లలో అత్యుత్సాహం చూపిస్తున్న డిఈఓ

## పిఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేసిన విషయం తెలిసినదే. రాష్ట్రవ్యాప్తంగా చూసుకుంటే ప్రాథమిక పాఠశాలలో 25 నుండి 30 మందికి ఒక టీచర్ ఉండాలి, జిల్లా పరిషత్ పాఠశాలలో 40 మందికి ఒక టీచర్ ఉండాలి, అయినా ఇలా చూసుకుంటే ఉపాధ్యాయులు ఎక్కువగానే ఉన్నారు. కానీ రాజకీయ నాయకుల అండదండతో డిఇఓ పూర్తి సహకారంతో సపోర్టుతో ఉపాధ్యాయులు డిప్రెషన్ల పేరుతో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఉన్నప్పటికీ ఇతర పాఠశాలలకు వారికి రవాణా సౌకర్యార్థం అనుకూలమైన ప్రదేశాలకు డిప్రెషన్‌గా వెళ్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల జీవితాలతో కొంతమంది ఉపాధ్యాయులు చెలగాటమాడుతున్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో సరియైన విద్యా విధానాన్ని అమలు చేస్తూ, అన్ని మౌలిక వసతులపైన పరిశీలన చేస్తూ, నాణ్యమైన విద్య విద్యార్థులకు అందే విధంగా కృషి చేయవలసిన డిఇఓ, ఎలాంటి ఆర్డర్ లేకుండా, నోటి మాటతో ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్డర్ లేకున్నా, తన నోటి మాటతో డిప్రెషన్‌లను ఇస్తూ విద్యార్థుల జీవితాలలో చీకటిని నింపుతున్నాడు. రాజ్యంలో ప్రజలు రాజును వరాలు అడిగితే ఇస్తిప్పు అన్నట్టు, డిప్రెషన్‌లో వరాలు కురిపిస్తూ విద్యాభివృద్ధి కుంటుబాటుకు దోహద పడుతున్న డీఈవో పైన ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరం, డీఈఓ నిర్వాకంపై అనేక పత్రికలలో పలు రకాలుగా ఆర్టికల్ రూపంలో వార్తలు వస్తున్న పై అధికారులు నిమ్మకు ఉండడంలో ఆంతర్యమైనది అర్థం కాకుండా ఉన్నది కాబట్టి విద్యార్థుల భవిష్యత్ బాగుండాలంటే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం జరగాలంటే చింతపల్లి మండలంలో జరిగిన అక్రమ డిప్రెషన్లను తక్షణమే రద్దు చేస్తూ ,అక్రమ డిప్రెషన్లకు అన్ని తానై వ్యవహరిస్తున్న డీఈఓపై తక్షణమే చర్యలు తీసుకోకుంటే ,ఇట్టి విషయంపై విద్యార్థులతో కలిసి తీవ్రస్థాయిలో ఆందోళన నిర్వహించాల్సి వస్తుందని పాండురంగారావు అన్నారు.

# ప్రజా పోరాటాల సారధి సిపిఎం పార్టీ

## పాలడుగు నాగార్జున

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని 25న గొప్ప బహిరంగ సభ జరుగుతుందని అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా తెలియజేశారు. నాంపల్లి మండల కేంద్రంలో సిపిఎం రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ సిపిఎం ప్రజా సమస్యల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల సమస్యలు భూమిలేని నిరుపేదల సమస్యలు కార్మిక హక్కులు కార్మిక చట్టాలు రక్షణకై ఉద్యమాలు కొనసాగిస్తుందని అన్నారు. సిపిఐఎం జాతీయ గుర్తింపు కలిగిన పార్టీ నిరంతరం పేదలు కార్మికులు ఉద్యోగులు కష్టజీవులు హక్కుల కోసం పోరాడుతున్న పార్టీ ప్రజాస్వామ్యం లౌకిక విధానం సామాజిక న్యాయం కోసం అంకిత భావంతో ఉద్యమిస్తున్న పార్టీ సిపిఎం అని ఆయన అన్నారు ఈ మహాసభల్లో రాష్ట్రంలోని ఆర్థిక సామాజిక అంశాలు కార్మిక కర్షక పేదలు మహిళలు ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించే భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలు పారిశ్రామికరంగాన్ని వ్యవసాయరంగాన్ని దివాలా తీయించాయని విద్య వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షలా మారిందని ఆయన అన్నారు. ఈ రాష్ట్ర మహాసభల్లో అనేక ప్రజా సమస్యలపై చర్చించి దిశా నిర్దేశం చేయడం జరుగుతుందని ఈ సభ జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, లక్ష్మయ్య, వెంకటయ్య, జైపాల్ రెడ్డి, యాదగిరి, సైదులు, గోపాల్, లక్ష్మయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః పేద ప్రజలకు అండగా నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం సూర్య దినపత్రిక పని చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దేవరం శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ శ్రీనివాస్ కోరారు. శనివారం మండల పరిధిలోని గుంజలూరు గ్రామంలో సూర్య దినపత్రిక నూతన సంవత్సర 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక సూర్య దినపత్రిక రిపోర్టర్ బొల్లికొండ సతీష్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు అమరారపు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ దొనకొండ వీరయ్యలతో కలిసి వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సూర్య దినపత్రిక యాజమాన్యానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పేద ప్రజలకు నిత్యం సూర్య యాజమాన్యం అండగా ఉండాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సూర్య ప్రతినిధులు ముందడుగు వేయాలని ప్రజా సమస్యలను ప్రభుత్వానికి చేరేలా చూడాలని అన్నారు. ఎల్లప్పుడు వాస్తవాలను ప్రతిబింబించాలని వాస్తవాలు రాయాలని సూచించారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న సూర్య దినపత్రిక నియోజక వర్గ మండల ప్రతినిధులకు కూడా వారు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వపరంగా సూర్య దినపత్రికకు తమవంతు సహకారం ఉంటుందని పార్టీ వర్గాలు కూడా సహకారం అందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సుంకరి ఉపేందర్, సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ పెద్ది అంజయ్య, వార్డు మెంబర్ ఐతరాజు రామ్మల్లు, పుల్లయ్య, వెంకన్న, నాగార్జున, సంజీవ, సత్యం తదితరులు పాల్గొన్నారు.

**చింతలపాలెం :** ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి దినపత్రికలని ఎస్ఐ అంతిరెడ్డి



అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్టేషన్‌లో సూర్య మండల రిపోర్టర్ వీరంరెడ్డి శంభిరెడ్డి ఎస్ఐ అంతిరెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, కొత్తగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సౌమ్యలతో కలసి సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ప్రభుత్వ పథకాలు



**మేళ్లచెర్వు :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజలు చేరవేయడంలో పత్రికలు ముందుంటాయని ఎస్ఐ పరమేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్టేషన్‌లో సూర్య రిపోర్టర్ వీరంరెడ్డి సంజీవరెడ్డి ఎస్ఐ పరమేష్‌తో సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది.

**చౌటుప్పల్ :** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 11వ వార్డు కౌన్సిలర్, భారతీయ జనతా పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబుకి ఆ మండల విలేఖరి చినుకని యువరాజు క్యాలెండర్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పత్రిక పాత్ర కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలోజు వినయ్, పోలోజు నందుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర సగర సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



చండూర్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని చామలపల్లి గ్రామంలో నల్లగొండ జిల్లా సగర సంఘం, ఆయా గ్రామాల సగర సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సగర సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమంలో నల్లగొండ జిల్లా సగర సంఘం అధ్యక్షుడు నేర్లకంటి రవికుమార్ సగర, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కళ్ళేట్ల చిన్న మారయ్య సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి బలుగూరి కరుణాకర్ సగర, కోశాధికారి కొలుగూరి ప్రవీణ్ సగర, చామలపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు నేర్లకంటి శంకరయ్య సగర, చండూర్ పట్టణ అధ్యక్షులు గంట వెంకటేష్ సగర, సీనియర్ నాయకులు కల్లేట్ల పెద్ద మారయ్య సగర, కొలుగూరి రమేష్ సగర, గొల్లూరి వెంకటేష్ సగర, నేర్లకంటి ఆంజనేయులు సగర, కల్లేట్ల బిక్షమయ్య సగర, రాసాల ఆంజనేయులు సగర, నేర్లకంటి యాలాద్రి సగర, సగర బంధువులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కుటుంబాలైన ఓరుగంటి నరసింహ గౌడ్, కోట ఎల్లయ్య, షేక్ మున్నాబీ పరామర్శించి, ప్రతి కుటుంబానికి తన వంతు ఆర్థిక సహాయంగా 5వేలు రూపాయల చొప్పున 15వేలు ఆర్థిక సహాయం అందించిన సామాజికవేత్త, బీఆర్‌యస్ పార్టీ జిల్లా నాయకులు డా. ర్యాకల శ్రీనివాస్. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో వారి కుటుంబాలకు అండగా ఉంటానని అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని తన సంకల్పమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓరుగంటి రమేష్ గౌడ్, గంజి సందీప్, పండుగ కిరణ్, బొమ్మారపు బాల్ రాజు, షేక్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా నవోదయ పరీక్ష

కోదాడ, మేజర్‌న్యూస్ ం కోదాడలో శనివారం నిర్వహించిన నవోదయ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది.కోదాడలో బాయ్స్ హై స్కూల్, గర్ల్స్ హైస్కూల్ రెండు సెంటర్లలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షను రాశారు. పరీక్ష సెంటర్ల నిర్వహకులు తెలిపిన వివరాల ప్రకారం గర్ల్స్ హైస్కూల్లో మొత్తం విద్యార్థులు 216 గాను 195 మంది పరీక్షకు హాజరు కాగా 21 మంది విద్యార్థులు హాజరు కాలేదు అదేవిధంగా కోదాడ బాయ్స్ హై స్కూల్ నందు 170 మంది విద్యార్థులకు గాను 147 మంది విద్యార్థులు హాజరు కాగా 23 మంది హాజరు కాలేదు. మొత్తం రెండు సెంటర్లలో కలిపి 386 మంది విద్యార్థులకు గాను 342 మంది హాజరు కాగా 44 మంది విద్యార్థులు పరీక్ష రాసేందుకు హాజరు కాలేదని తెలిపారు. విద్యార్థుల పరీక్ష హాల్ టికెట్ల నెంబర్ల వేసే విషయంలో లెటర్లు అవకతవకలకు పాల్పడ్డారని పలువురు విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆందోళన చేశారు.



### పారిశుద్ధ్య కార్మికులు

# నగరాలను శుభ్రంగా ఉంచుతున్న అదృశ్య యోధులు

### - మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు





చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : పారిశుద్ధ్య కార్మికులు మన నగరాలను శుభ్రంగా ఉంచుతున్న అదృశ్య యోధులని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పేర్కొన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు 52వ జన్మదిన వేడుకలను వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులకు, ఉద్యోగులకు దుస్తులు పంపిణి కార్యక్రమం ఏర్పాటు చేశారు. గత ఐదు సంవత్సరాల నుండి మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు జన్మదిన వేడుకలను మున్సిపల్ కార్మికుల సమక్షంలో జరుపుకుంటున్నారని అన్నారు. జన్మదినాన్ని పురస్కరించుకొని పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులకు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ పుట్టిన రోజును పురపాలక సభ్యులు, పారిశుద్ధ్య కార్మికుల సమక్షంలో జరుపుకోవడం ఆనందదాయకమని కొనియాడారు. నారాయణపురం మండలం జనగాం గ్రామం జన్మనిస్తే చౌటుప్పల్ పునర్జన్మనిచ్చిందన్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో వారి అంకితభావంతో పనిచేస్తున్నాని తెలిపారు. ఎన్ని సమావేశాలు ఉన్నా కానీ వాటిని పక్కన పెట్టి వారి కుటుంబ సభ్యులైన పురపాలక సభ్యులు, కార్మికుల సమక్షంలో నిర్వహించుకోవడం తృప్తినిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 130 మున్సిపాలిటీలో గాను 70 మహిళా సోదరీమణులు ఉన్నారని తెలిపారు. వారి తోడ్పాటే బలం, ధైర్యం, ప్రేమ మమకారం అని అన్నారు. కరోనా విపత్తు సమయంలో ప్రజలను ఇళ్ళల్లో ఉంచి రహదారుల పైకెక్కి సేవా దృక్పథంతో వారితో పాటు పురపాలక సభ్యులు,పారిశుద్ధ్య కార్మికులు సేవలను గుర్తు చేశారు.చౌటుప్పల్ ఎన్నడు కనివిని ఎరగని రీతిలో 150 కోట్ల నిధులను మంజూరు చేసి పట్టణ అభివృద్ధిలో 90శాతం పనులను పూర్తి చేశారని గుర్తు చేశారు. ఎన్నికలలో పోటీలు తాత్కాలికమని ప్రజలే ప్రతినిత్యం అని అన్నారు. ఆర్‌పిల విషయంలో సమాజంలో అవగాహన, ఆర్థిక పరిపక్వతతో పనిచేస్తారని అన్నారు. ఎలాంటి విషయాలనైన తిరస్కరించకుండా సానుకూలనటువంటి రీతిలో వ్యవహరించారని గుర్తు చేశారు. ఆధ్యాత్మికంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలను అందించామని తెలిపారు. వారు చేసిన అభివృద్ధి భవిష్యత్ తరాలకు తీపి గుర్తుగా ఉండాలని అన్నారు. వారి జన్మ ఉన్నంతకాలం చౌటుప్పల్ ప్రజలకే అంకితమని తెలిపారు. అనంతరం వివిధ వార్డు కౌన్సిలర్లు మాట్లాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పలు అభివృద్ధి కార్యక్రమాలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోరగొని లింగస్వామి, బత్తుల రాజ్యలక్ష్మి, బండమీది మల్లేశం, అంతటి విజయలక్ష్మి, పోలోజు వనజ, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, కొయ్యడ సైదులు, దండ హిమబిందు అరుణ్, బొడిగె అరుణ బాలకృష్ణ, తాడూరి శిరీష పరమేష్, సందగళ్ళ విజయ సతీష్, ఉబ్బు వరమ్మ వెంకటయ్య, గోపనగోని లక్ష్మణ్ గౌడ్, కామిశెట్టి శైలజ భాస్కర్, మహమ్మద్ బాబా షరీఫ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ భార్గవ్, బొబ్బిళ్ళ మురళి, మొగుదాల రమేష్, నాయకులు కానుగుల వెంకటయ్య, ఖలీల్, సురేందర్ రెడ్డి, గాంధీ గ్లోబల్, వివిధ రాజకీయ పార్టీల,నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : గ్రామ గ్రామాన టీడీపి జెండా ఎగురడమే లక్ష్యం అని టీడీపీ మునుగోడు నియోజకవర్గం ఇన్చార్జి బడుగు లక్ష్యయ్య అన్నారు. శనివారం మండలంలోని కొంపల్లి గ్రామంలో టిడిపి జెండా శీలాపలకం ని అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా టిడిపి శ్రేణులు పనిచేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలంగాణలో టిడిపిని బలోపేతం చేయడానికి రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయబోతున్నారు అన్నారు. అనంతం సినీ నటుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అడహాక్ కమిటీ సభ్యులు వీరమల్ల అశోక్, నాంపల్లి మండల అధ్యక్షుడు మొగుదాల పార్వతమ్మ, మొగుదాల స్వామీ, పందుల రాములు, సత్తయ్య, సాంబయ్య, ఊకొండి సత్తయ్య రాంరెడ్డి, మాక్కేన కోటేశ్వర రావు, వీరమల్ల యాదయ్య, పాల రాజు, నర్సింహ రావు, మునుగోడు నియోజకవర్గం అన్ని మండలాల నాయకులు పాల్గొన్నారు.

**కోదాడ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి





నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని శనివారం కోదాడ పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జనపనేని కృష్ణారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఓరుగంటి ప్రభాకర్, మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు, జాస్తి సుబ్బారావులు పాల్గొని పార్టీ నాయకులతో కలిసి మున్సిపల్ కార్యాలయం పక్కనున్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మహానీయుడు ఎన్టీఆర్ అని, పార్టీ పెట్టిన 8 నెలల్లోనే అధికారంలోకి వచ్చి రాజ్యాధికారంలో బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేశారని, పేదలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో వారు చిరస్థాయిగా నిలిచిపోయారని ఈ సందర్భంగా వారు చేసిన సేవల ను కొనియాడారు. ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు వేమూరి సురేష్, కొల్లు వెంకటేశ్వరరావు, గౌని శ్రీనివాస్, గద్దె మురళి, చింతల కొండల్ పాల్గొన్నారు.

**కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో**

కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలోఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్‌లో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నాడు ఎన్టీఆర్ పేదల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాజ్యాధికారంలో బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేసి ప్రజల గుండెల్లో నేటికీ చిరస్థాయిగా నిలిచిపోయారని వారు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం పేదలకు స్వీట్లు, పులిహోర అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు. పాండురంగారావు, రావెళ్ల సీతారామయ్య, వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, వేమూరి సురేష్,గంట సత్యనారాయణ, పోటు రంగారావు, మందారపు అనంత రాములు, హనుమంతరావు, కాకర్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. టిడిపి సీనియర్ నాయకులు సురేష్ ఆధ్వర్యంలోనూ ఎన్టీఆర్ వర్ధంతిని నిర్వహించారు.

**చౌటుప్పల్ :** చౌటుప్పల్ మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో



స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించి పేదలకు ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్, మహిళా అధ్యక్షురాలు ఢిల్లీ కళమ్మ, ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు, అశోక్, కోటేశ్వర్ వెంకటేష్ జంగయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలుగువారి ఆత్మగౌరవ




ప్రతీక స్వర్గీయ నందమూరి తారక రామారావుకి భారతరత్న ఇచ్చి గౌరవించాలని తెలుగుదేశం పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి, భువనగిరి పార్లమెంట్ ఆడ్ హక్ కమిటీ సభ్యులు రేగు బాల నర్సయ్య డిమాండ్ చేయడం జరిగింది. యాదగిరిగుట్ట పట్టణకేంద్రంలో మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలంకరణ చేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఆ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోనే ఆహార భద్రత కల్పించడం కోసం రెండు రూపాయల కిలో బియ్యం పథకం తీసుకొచ్చి సంక్షేమ పథకాలకు నాంది పలికినటువంటి వ్యక్తి ఎన్టీ రామా రావు అని, మాండలిక వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల వద్దకు పాలన తీసుకువచ్చిన మహోన్నత నాయకులు, తెలంగాణలో పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి తెలంగాణ రైతాంగాన్ని విముక్తి పరిచినటువంటి మహానాయకుడు యుగపురుషుడు స్వర్గీయ నందమూరి తారక రామారావుకి భారతరత్న ఇచ్చి తీరాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు పార్టీ కార్యదర్శి ఆడ్ హక్ కమిటీ సభ్యులు గుండా భాస్కర్, యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు మచ్చ నరసింహ గౌడ్ ప్రధాన కార్యదర్శి కళ్లెం బాబురావు గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షులు చిత్తర్ల శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మొక్కల శ్రీశైలం యాదవ్, మహిళా నాయకురాలు ఆకుల పద్మ, గుజ్జ నిర్మల, అండమ్మ, సుశీల నాయకులు ఎడపల్లి సత్తయ్య, కోల వెంకటేష్, బండ కింద కృష్ణ గౌడ్,రాజా సింగ్, సుంచు పెద్ద పోచయ్య, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పటేల్ పట్వారీ వ్యవస్థను రూపుమాపిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని టీడీపీ జిల్లా నాయకులు డాక్టర్. విజయకుమార్ అన్నారు. చింతపల్లి మండలం గోడకొండ్ల మాల్ వెంకటేశ్వర్ నగర్ గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నందమూరి తారక రామారావు నట సార్వభౌముడు తెలుగుదేశం పార్టీ స్థాపించి 8 నెలలకే అధికారంలో తీసుకువచ్చిన ఘనత అయనదేనని అన్నారు. తను ముఖ్యమంత్రిగా రెండు రూపాయలకు కిలో బియ్యం,పేదవాడికి ఇండ్లు,వృద్దులకు పెన్షన్,పటేల్ పట్వారి వ్యవస్థపై ఉక్కు పాదం మోపిన నాయకుడని కొనియాడారు. రైతులకు భూమి శిస్తు నుండి విముక్తి కలిగించిన ఏకైక ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. మహిళలకు సమాన హక్కులు కలిగి ఉండేలా జీవో తీసుకొచ్చిన మహానీయుడని, మహిళా సంఘాలకు రుణాలతో పాటు సంక్షేమ పథకాలు, చట్టసభల్లో అధికారాలు తీసుకువచ్చిన నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆపిల్ హాస్పిటల్ లో వృద్ధులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు.




**గరిడేపల్లి :** పేదల బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసి పేదల దేవుడిగా



ఎన్టీఆర్ కీర్తించబడ్డారని తెలుగుదేశం నల్లగొండ పార్లమెంట్ అడహాక్ కమిటీ సభ్యులు మండవ వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా శనివారం ఆయన మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉన్నత వర్గాల వారు ప్రజా ప్రతినిధులుగా రాజ్యమేలుతున్న రోజుల్లోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారిని ప్రజాప్రతినిధులుగా చేసి శాసనసభలో, పార్లమెంట్‌లో అధ్యక్ష అని పిలిపించిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి టిడిపి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ నిర్మాణాత్మకమైన పాత్ర పోషిస్తుందన్నారు. భవిష్యత్తులో రాజకీయాల్లో తెలుగుదేశం క్రియాశీలకపాత్ర పోషిస్తుందన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కీసరి నాగయ్య, కస్తాల కనకరత్నం, పాతకోటి లింగారెడ్డి, మాచర్ల రవి, నందిపాటి రవీందర్,షేక్ రహీం, తిరపయ్య, పాండునాయక్, లక్ష్మీ, సుబ్బయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**సూర్యాపేట :** వెండితెర మహానటుడు తెలుగుజాతి గర్వించదగిన యుగపురుషుడు



మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని స్థానిక జిల్లా బాల భవన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాల భవన్ సూపరింటిండెంట్ బి రాధాకృష్ణారెడ్డి సభ అధ్యక్షతన జరిగింది. గౌరవ అతిథులుగా సామాజికవేత్త విశ్రాంత ఉత్తమ ఉపాధ్యాయులు గుండా రమేష్ హాజరైనారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్పమాలలు అర్పించి ఆయన ఘనకీర్తిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుజాతికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన ఘనకీర్తి ఎన్టీఆర్‌ది అని సినీ వెండితెర వేల్పుగా ఎన్నో విభిన్న పాత్రలు ధరించి దేశ ప్రజల అభిమానాన్ని చూరగొని ఆరాధ్య దైవంగా అందరి హృదయాలలో నిలిచిన మహనీయుడని ప్రస్తుతించారు. అంతేకాకుండా బడుగు బలహీన వర్గాలకు సహాయం చేయాలని ఆకాంక్షించి ఆదర్శ రాజకీయ నాయకుడిగా కీర్తి గడించడం మనందరికి గర్వకారణమన్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్నతో గౌరవించడం సముచితమని కోరారు. ఈ కార్యక్రమంలో బాలభవన్ సిబ్బంది డి ఎల్లయ్య, ఉమారాణి, సత్యనారాయణ సింగ్, అనిల్‌కుమార్, సాయిచరణ్, వీరు నాయుడు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** చింతపల్లి మండల వ్యాప్తంగా ఎన్.టీ.రామారావు 29వ వర్ధంతిక



వేడుకలు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈరోజు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా నల్లగొండ జిల్లా దేవరకొండ కాన్స్టెన్సీ చింతపల్లి మండలం గోడకొండ్ల లోని వెంకటేశ్వర నగర్ (మాల్)లో టిడిపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వుప్పల. రమేష్, ధోటి సంతోష్, ఎదుల సాలయ్య, బాలయ్య, వర్కాల చారి, పోలేపల్లి నరసింహ, రామకృష్ణ, శ్రీ శ్రీనివాస్ స్వీట్ షాప్ యజమాని పాలకుర్ల వెంకటయ్య తదితరులు ఉన్నారు.,ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.మాల్ ఆపిల్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్. డాక్టర్. విజయ సౌజన్యంతో కార్యకర్తల సమక్షంలో ఘనంగా నివాళులర్పించి తదనంతరము రోగులకు పండ్లు పంపిణీ చేశారు. టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవసాయ యోగ్యం కానీ భూముల పరిశీలన



మునుగోడు, మేజర్‌న్యూస్ : సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలను ప్రజలు స్వచ్ఛందంగా అధికారులకు తెలపాలని పులిపల్పుల వ్యవసాయ విస్తరణ అధికారి మాదగోని నర్సింహ గౌడ్ కోరారు. శనివారం మండలంలోని కల్వలపల్లి గ్రామంలో రైతు భరోసా పథకం అమలులో భాగంగా సాగుకు యోగ్యము కానీ ఇండ్లు నిర్మించుకున్న, కాల నీలుగా ఏర్పడిన భూములను గుర్తించి సర్వే నిర్వహించారు. అనంతరం రైతుల సమక్షంలో భూముల వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మం డల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ ఏ.రామచంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి తిరుమలేష్ గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

**నూతనకల్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతులకు అందించే రైతు



భరోసా విచారణ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పెదనెమిల, మాచినపల్లి, ఎర్రపహాడ్, కొత్త తండా గ్రామాలలోని వ్యవసాయ యోగ్యం కానీ భూముల వివరాలను శనివారం సేకరించినట్లు తహసిల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. తదుపరి వివరాలను ఈనెల 21 నుండి 24 వరకు గ్రామపంచాయ తీలలో జరిగే గ్రామసభలలో అట్టి జాబితాలను ప్రదర్శించి అభ్యంతరాలను స్వీకరిం చిన అనంతరం నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు వారు తెలిపారు.ఈ విచారణ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మురళి బాబు, సర్వేయర్, ఏఈఓలు, ప్రత్యేక విచారణ టీము సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంచి వక్త అయితే యువజన నాయకుడుగా ఎదగొచ్చు

## గుమ్మల మోహన్ రెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ యువజన కాంగ్రెస్‌లో మంచి వక్త అయితే కాంగ్రెస్ పార్టీలో నాయకునిగా ఎదిగేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి అన్నారు. అఖిల భారత యువజన కాంగ్రెస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన యంగ్ ఇండియా కే బోల్ కార్యక్రమం సీజన్-5 కి సంబంధించిన పోస్టర్లను గురువారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో నాయకునిగా ఎదిగేందుకు యువజన కాంగ్రెస్ పునాది లాంటిదని పేర్కొన్నారు. యువజన కాంగ్రెస్‌లో కష్టపడి పనిచేసే వారికి మంచి గుర్తింపు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఇప్పుడున్న మంత్రులు, ఎంపీలు, రాష్ట్ర, జాతీయ కాంగ్రెస్ నాయకులు చాలామంది మొదట యువజన కాంగ్రెస్ లో పనిచేసిన వారేనని పేర్కొన్నారు. పార్టీ ఏ కార్యక్రమాలు ఇచ్చిన యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని పేర్కొన్నారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ నిర్వహిస్తున్న యంగ్ ఇండియా కే బోల్ కార్యక్రమం యువతకు రాజకీయం, సామాజిక సమస్యలు, దేశ అభివృద్ధిపై చర్చించే ప్రత్యేక వేదికగా రూపొందించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా యువజన కాంగ్రెస్ దేశంలోని యువతను సంఘటితం చేస్తుందని అన్నారు. యంగ్ ఇండియా కే బోల్ యువత ఆశయాలను ప్రతిబింబించే ఒక ప్లాట్ ఫారంగా పనిచేస్తూ సమాజంపై సానుకూల ప్రభావం చూపిస్తుందన్నారు. నాయకునిగా ఎదిగేందుకు ఇది ఒక వేదికగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు తిరుగుడు రవి యాదవ్, షేక్ జహంగీర్ బాబా, జాల మణికంఠ స్వామి, వల్కి దిలీప్, మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బనబోయిన రాము యాదవ్, నకిరేకల్ అధ్యక్షుడు ఏనుగు రఘుమారెడ్డి, దేవరకొండ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, నాగార్జునసాగర్ అధ్యక్షుడు మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి, నల్గొండ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి నాగరాజు, ఎండి అజారుద్దీన్, మంచి కంటి సిద్ధార్థ, కట్టంగూరు ఆనంద్, దాసరి విజయ్, ఆవుల నందిని శ్రీనివాస్, వివిధ మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ జిల్లా ఐదవ మహాసభలను జయప్రదం చేయండి

## - ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియా రాజు

భువనగిరి, మేజర్‌న్యూస్ : జనవరి 31,ఫిబ్రవరి1 తేదీలో పోచంపల్లిలో జరిగే భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) యాదాద్రి భువనగిరి జిల్లా ఐదవ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియ రాజు కోరారు. శనివారం భువనగిరి జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య కళాశాల ముందు ఎస్ఎఫ్ఐ ఐదవ జిల్లా మహాసభ కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధ్యాయనంబి పోరాటం అనే ఆచరణాత్మక నినాదంతో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో 1970 ఏర్పడి నాటినుండి నేటి వరకు విద్యారంగా సమస్యలపై రాజీలేని పోరాటం నిర్వహిస్తూ దేశంలోని అగ్రగామి విద్యార్థి సంఘంగా ఉంది, దేశంలో అధికారంలో బిజెపి ప్రభుత్వం విద్యారంగంలో మతోన్మాద భావాలు చూపిస్తూ దేశ విశ్వవిద్యాలయంలో అభ్యుదయ బావాజలంపై దాడులు పెంచుతుంది, శాస్త్రీయ విధానాన్ని వక్రీకరిస్తూ విద్యార్థులకు పూకటి పురాణాలు వల్లించి వారి మెదడులను ముద్దుపరిచే విధానాలను అవలంబిస్తుందని అదేవిధంగా గత టిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యా ప్రవేటికను ప్రోత్సహిస్తూ బడుగు బలహీన వర్గాలకు విద్యను అందని ద్రాక్షర చేస్తుందని, విద్యా రంగంలో మతోన్మాద బావాలకు వ్యతిరేకంగా శాస్త్రీయ విద్యా విధానం కొరకు నిరంతరం పరితపిస్తూ .విద్యార్థులను సమీకరిస్తుంది ఎస్ఎఫ్ఐ, అదేవిధంగా ఎస్ఎఫ్ఐ జిల్లాలో ప్రభుత్వ విద్య పరిరక్షణకై సంక్షేమ హాస్టల్ సంరక్షణపై జిల్లా వ్యాప్తంగా 6 రోజులపాటు 600 కిలోమీటర్లు సమరభేరి సైకిల్ యాత్ర నిర్వహించడం జరిగింది. పెండ్లిలో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు విద్యార్థుల తోటి క కార్యాలయం ముట్టడి చేయడం జరిగింది, ఈ తరుణంలోని ఎస్ఎఫ్ఐ ఎదవ మహాసభలు పోచంపల్లి వేదికగా నిర్వహించడం జరుగుతుందాని మహాసభలకు విద్యావేత్తలు ఉపాధ్యాయులు సహకరించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్, జిల్లా కమిటీ సభ్యులు భవాని శంకర్ జిల్లా నాయకులు ప్రశాంత్ కిషోర్ మమత, సోనీ చైతన్య కుమార్ రెడ్డి పారిజాత తదితరులు పాల్గొన్నారు.

# రాజపేట సాగునీటి కోసం రైతు జేఏసీ రిలే నిరాహార దీక్ష

రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండలంలో ఉన్న అన్ని గొలుసు కట్టు చెరువులను మల్లన్న సాగర్ జలాలతో నింపి రైతాంగాన్ని ఆదుకోవాలని అఖిలపక్ష రైతు జేఏసీ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తాలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్ మాట్లాడుతూ. జగదేపూర్ వద్ద ఉన్న మల్లన్న సాగర్ కాలువ 15వ ఓటి ద్వారా రాజపేట మండలానికి సాగునీరు అందిస్తామని ఆలేరు ఎమ్మెల్యే బీర్లఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, ఆలేరు నియోజకవర్గంలో రాజపేట మండలం ఉందా లేదా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలకు సాగునీరు అందించి. ఒక్క రాజపేట మండలానికి నీరు ఇవ్వకపోవడంతో ఇక్కడి రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని రాజాపేట మండలానికి నీరు వచ్చేవరకు తమ దీక్షలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో మండల పార్టీ సంఘీభావం తెలిపింది,మరియు వివిధ గ్రామాల రైతులు దీక్షలో పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలకు సౌండ్ సిస్టం బహుకరణ

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన ముత్యాలమ్మ తల్లి గుడి నిర్మాణకర్త, ఏఎస్ఐ ఏనుగుతల చంద్రయ్య తన కుమారుడైన సుభాష్ చంద్ర కోరిక మేరకు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు 50 వేల రూపాయల విలువగల సౌండ్ సిస్టమ్‌ను బహుకరించారు. అమోఘమైన ఆ యోధాగ్రేసరుడుని దాతృత్వాన్ని మండల విద్యాధికారి రాములు నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శివయ్యలు శనివారం కొనియాడారు. అనంతరం సౌండ్ సిస్టమ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి దాతలు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి సహకరించినట్లయితే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దే అవకాశం మా ఉపాధ్యాయులకు దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమశేఖర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మాధవి, భాగ్యలక్ష్మి, సామ సవేందర్ రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమైక్య అధ్యక్షురాలి పదవి పై రగడ

## రంగంలోకి ఏపీడి - ఈసీ సభ్యులతో రివ్యూ మీటింగ్

## విలేకరులకు సమాచారం ఎందుకు ఇచ్చారని ప్రశ్నలు...

## భవనం ముందు మహిళలు నిరసన

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మహిళా సమైక్య భవనంలో సమైక్య అధ్యక్షురాలి పదవి కోసం రగడ ప్రారంభమైంది. గతంలో పనిచేసిన మహిళా సమైక్య అధ్యక్షురాలని బైలా ప్రకారం మూడు సంవత్సరాలు పూర్తవడంతో ఆమెను తొలగించి గత సంవత్సరం జూలై నెలలో మెజార్టీ ఈసీ సభ్యులు మహిళా సమైక్య అధ్యక్షురాలిగా యశోదని నియమించినట్లు ఓబి, ఈసీ సభ్యులు తెలిపారు. అప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా ఎలక్షన్ అడ్డుపడడంతో నూతన అధ్యక్షురాలని ఎన్నుకోవడం ఆలస్యమైందని వారు అన్నారు. బైలా ప్రకారం ఎన్నిక జరగలేదని గతంలో పనిచేసిన మహిళా సమైక్య అధ్యక్షురాలు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడంతో అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శారద శనివారం ఓబీ,ఈసీ సభ్యులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. బైలా ప్రకారం పాత అధ్యక్షురాలనే కొనసాగించాలని రివ్యూ మీటింగ్‌లో ఏపీడి శారద సూచించినట్లు సమాచారం. పాత అధ్యక్షురాలిని కొనసాగిస్తే తాము పనిచేయడానికి సుముఖంగా లేమని మెజార్టీ సభ్యులు తేల్చి చెప్పినట్లు వారు అన్నారు. జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్, అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ ఈసీ సభ్యులకు ప్రాధాన్యత ఇవ్వనప్పుడు ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంటే మరి మహిళా సంఘాలు దేనికని సభ్యులు రివ్యూ మీటింగ్ లో ఏపీడిని ప్రశ్నించినట్లు సమాచారం. పాతబైల అయిన కొత్త బైలా అయినా పాత అధ్యక్షురాలిని కొనసాగించేది లేదని సభ్యులు తేల్చిచెప్పినట్లు సమాచారం. రివ్యూ మీటింగ్ అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన మహిళ సమైక్య అధ్యక్షురాలని కొనసాగించాలని కోరుతూ మెజార్టీ ఓబీ, ఈసీ సభ్యులు మహిళా సమైక్య భవనం ముందు నిరసన వ్యక్తం చేశారు. రివ్యూ మీటింగ్‌కు విలేకరులకు ఎందుకు సమాచారం ఇచ్చారని ఈసీ సభ్యులపై అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కొంత అసహనం వ్యక్తం చేసినట్లు సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థగత నిర్మాణ డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు మేనేజర్ బెనర్జీ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు నాగమణి, ఏపీఎం ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం సహకారం అందిస్తుంది

## - మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

పాలకవీడు,మేజర్‌న్యూస్ః పరిశ్రమల అభివృద్ధికి తమ ప్రభుత్వం ఎప్పుడు సహకారం అందిస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఆదానీ సిమెంట్స్ సంస్థ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కర్మాగారంలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆ సంస్థ నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని శూన్యపహాడ్ గ్రామశివారులో గత 20 సంవత్సరాలుగా నడుస్తున్న పెన్నా సిమెంట్ కర్మాగారంను ఈ మధ్య కాలంలోనే ఆదానీ కంపెనీ కొనుగోలు చేసింది. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో స్థానిక గ్రామాలైన శూన్యపహాడ్,గణేష్‌పహాడ్, మహాంకాళీగూడెం గ్రామస్తులు పాల్గొన్నారు. స్థానిక సమస్యలపై కాలుష్య ప్రభావం పడకుండా చెట్ల పెంపకాన్ని విరివిగా సంస్థ చేపట్టాలని స్వచ్ఛంధ సంస్థ సభ్యులు కోరారు.ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆదానీ సిమెంట్ పరిశ్రమ స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా, మౌలిక వసతుల కల్పనకు తమ వంతు సహాయం చేసి ప్రజల సహాకారాన్ని యజమాన్యం పొందాలని సూచించారు.సూర్యాపేట,నల్లగొండ జిల్లాల అదనపు కలెక్టర్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు లోబడి, పర్యావరణానికి హాని చేయని విధంగా కర్మాగారాన్ని నడిపించాలని కోరారు. స్థానికులకు ఉపాధి కల్పించడంలో యాజమాన్యం చొరవ చూపాలని కోరారు. ఆదానీ సిమెంట్ పరిశ్రమ జిఎం సుబ్బు లక్ష్మణ్ మాట్లాడుతూ ఇంతకు ముందు వేరు ఇప్పుడు వేరు గతం కంటే మెరుగ్గా గ్రామాలను అభివృద్ధి చేస్తామని, సియస్ఆర్ ఫండ్ గ్రామాలభివృద్ధికి వినియోగిస్తామని తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజల నుండి వచ్చిన అభిప్రాయాలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని,నిబంధనల మేరకు సిమెంట్ పరిశ్రమ నడిపిస్తామని, కాలుష్య నిబంధనలను పాటిస్తూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు చె ట్లను పెంచుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ జడ్‌పిటిసి మోతీలాల్‌నాయక్, మేరి రాజు, మాజీ ఎంపిటిసి నీమానాయక్, హరియా, ఉద్యానాయక్, ప్రేమ్‌కుమార్,విజయ్,కాటూరి శేషగిరి పాల్గొని సిమెంట్ పరిశ్రమతో పరిసరాల గ్రామాలకు జరుగుతున్న నష్టాన్ని ఆదాని సిమెంట్ పరిశ్రమ యజమాన్యానికి వివరించారు.

# పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం సరికాదు



దామరచర్ల, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని గణేష్‌పాడు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి పెన్నా సిమెంట్ ఫ్యాక్టరీని నూతనంగా అంబుజా సిమెంట్ యజమాన్యం ఆదానీవారు కొనుగోలు చేసి శనివారం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా బిఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ, రాష్ట్రంలో ప్రశ్నించే వారిని, ప్రతిపక్షాలను అక్రమ అరెస్టుల కు గురిచేస్తూ దేశాన్ని దోచుకునే ఆదానీతో స్నేహం చేస్తూ బయటికి మాత్రం గొప్పలు చెప్పుకుని రాష్ట్రాన్ని దోచుకోవడం జరుగుతుందన్నారు. ప్రజాస్వామ్య వాదులు రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. మండలంలో ఉన్నటువంటి పరిశ్రమలు స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలతో పాటు గ్రామాల, తండాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అరెస్టు అయిన వారిలో బిఆర్ఎస్ నాయకులు ధనావత్ ప్రకాష్, సచిన్‌నాయక్, వినోద్‌నాయక్, సిఐటియూ



**దామరచర్ల ః** మండలంలోని గణేష్‌పాడ్ గ్రావుపంచాయతీ పరిధిలో ఉన్న పెన్నా సిమెంట్ ఫ్యాక్టరీని ఆదాని గ్రూప్‌వారు తీసుకుని వాటి యొక్క ఉత్పత్తి సామర్థ్యం పెంపు కొరకు పర్యావరణం కొరకు జరిగే ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లకుండా మండల సిపిఎం నాయకులను శనివారం పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం సరికాదని సిపిఎం మండల కార్యదర్శి మాలోతు వినోద్‌నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పెన్నా సిమెంట్స్ యజమాన్యం చెప్పిన మాటలు నీటి మూట లుగా మిగిలాయి అన్నారు. అప్పటి పెన్నా సిమెంట్ యజమాన్యం ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగాలు, అభివృద్ధి, పర్యావరణం సామాజిక అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించినటువంటి విషయంలో సవతితల్లి ప్రేమ మాత్రమే చూపించారన్నారు. ఈ ప్రాంత ప్రజలకు అనేక రకాల మాయమాటలు చెప్పి ఏ గ్రామాలలో కూడా గ్రామసభల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించకుండా ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించిందన్నారు. ఆదానీ గ్రూప్‌వారు ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి ఉద్యోగాల విషయంలో వెళ్లే క్రమంలో ఇప్పుడున్న యజమాన్యం వారు పరిశ్రమ గేటు వద్దకు కూడా రానివ్వని పరిస్థితులు కనబడతాయని, ఈ ప్రాంత ప్రజలు ఆ యజమాన్యానికి వ్యతిరేకంగా ప్రజాభిప్రాయ సేకరణ కొనసాగించాలని ఆయన కోరారు. ప్రసత్తం పనిచేస్తున్న లోకల్ ఉద్యోగస్తులను మరొక ప్రాంతానికి మార్చాలని ఆలోచ న ఉందని ఆ రకంగా జరిగితే పరిశ్రమ గేటు వద్ద ఎలాంటి పోరాటాలకైనా సిద్ధపడతామని హెచ్చరించారు.పోలీసులు ముందస్తు అరెస్టు చేసిన వారిలో దయానంద్, ఎర్రనాయక్ ఉన్నారు.

# నేడు హుజూర్‌నగర్‌లో మంత్రి పర్యటన

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః నేడు హుజూర్ నగర్ నియోజకవర్గంలో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి పర్యటించనున్నట్లు మంత్రి క్యాంపు కార్యాలయ పిఆర్వో వెంకటరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తె లిపారు.మంత్రి ఉత్తమ్ పర్యటనలో భాగంగా ఉదయం పాలకవీడు మండలంలో రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లాతో కలసి జాన్‌పహాడ్ దర్గాలో ఉర్సు ఏర్పాట్ల పర్యవేక్షణ, జాన్‌పహాడ్ ఎత్తిపోతల పథకం పనులతో పాటు నియోజకవర్గంలోని అన్ని ఎత్తిపోతల పథకాల పనులపై,హుజూర్‌నగర్ హౌసింగ్ కాలనీపై సమీక్ష, రూ.14కోట్లతో నిర్మించనున్న ఫణిగిరి గట్టు వద్ద ప్రభుత్వ ఐటిఐ భవన నిర్మాణ పనులకు,లింగగిరి గ్రామంలో రూ.26 కోట్లతో లింగగిరి - కల్మల్‌చెర్వు డబుల్‌రోడ్డు నిర్మాణ పనులకు రూ.23 కోట్లతో అమరవరం గ్రామంలో అమరవరం - అలింగాపురం డబుల్‌రోడ్డు నిర్మాణ పనులకు, రూ.10 కోట్లతో చౌటపల్లి గ్రామంలో చౌటపల్లి - మేళ్లచెర్వు డబుల్‌రోడ్డు నిర్మాణ పనులకు, రూ.6.90 కోట్లతో చేపట్టనున్న కోదాడ- మేళ్లచెర్వు రహదారిపై కందిబండ గ్రామం వద్ద రెండు బ్రిడ్జిల పునర్ నిర్మాణ పనులకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శంకుస్థాపన చే యనున్నారు.

# షరతులు లేకుండా ఆరుగ్యారెంటీలను అమలు చేయాలి

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరుగ్యారెంటీలను ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో సిపిఎం గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరుగ్యారెంటీలలో మూడు గ్యారెంటీలు ఈ నెల 26 నుండి అమలు చేయాలని ప్రభుత్వం ఇప్పటికే మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 20 రోజులు పనిచేసి వారికి ఈ పథకం వర్తిస్తుందని ప్రభుత్వం ప్రకటించడం సరియైనది కాదన్నారు.ప్రభుత్వం భూమిలేని పేదవారందరికి రూ.12వేలు ఇస్తామని చెప్పి ఇప్పుడు మాట మార్చి ఉపాధి హామీ పనికి లింకు చేయడం దుర్మార్గమన్నారు. భూమి లేని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింప చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకటచంద్ర,మాదూరి నరసింహాచారి, తంగెళ్ల గోపరాజు,శాఖమూరి శేషగిరిరావు,కట్టా కృష్ణారావు, పారుపల్లి శ్రీనివాస్,పచ్చిపాల లక్ష్మయ్య, బిందు,వెంకటేశ్వర్లు, స్వామి పాల్గొన్నారు.

# బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల బీమా పథకాలను బ్యాంక్ అకౌంట్ కలిగిన ప్రతి వినియోగదారుడు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్, మండలకేంద్రం టీజీవీబీ బ్యాంక్ మేనేజర్ శిల్ప అన్నారు. మండలంలోని పెద్ద పర్వతాపూర్ గ్రామ రచ్చబండ ఎస్ఎస్‌టి కీసర సిఎఫ్ఎల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన సురక్ష శాచురేషన్ క్యాంపు కార్యక్రమంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైనా సుకన్య సమృద్ధియోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతిబీమా పథకం అటల్ ఫెన్షన్‌యోజన పలు పథకాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఇన్సురెన్స్ ప్రతి కుటుంబం కలిగి ఉండాలని అన్నారు. అనివార్య కారణాల వలన కుటుంబంలో వ్యక్తి మరణిస్తే 2 లక్షలవరుకు బీమా పొందే సదుపాయం ఉందన్నారు. ప్రమాదవశాత్తు అంగవైకల్యం చెందితే 1 లక్ష రూపాయలవరకు ప్రమాదబీమా పొందే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టిసిఎఫ్ ఎల్ మండల కో ఆర్డినేటర్ ఎల్లబోయిన విశ్వనాథం, కౌన్సిలర్లు భాను శ్రీ, ఉమా మహేశ్వరి, బ్యాంక్ క్యాషియర్ శ్రీధర్ సిబ్బంది నరేష్, సి ఎస్ పి రమ్య, విబికె మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం

సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ నందు వేదాంత భజన మందిరంలో శనివారం గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణం, సీతారామచంద్ర మాస కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. గోదాదేవి రంగనాథ కళ్యాణ మహోత్సవం సందర్భంగా స్వామి వారికి పంచామృతాభిషేకం, స్వామివారికి పట్టువస్త్రాలు దేవాలయ కమిటి ఆధ్వర్యంలో సమర్పించారు. వేద మంత్రోచ్చరణలు, సాంప్రదాయ పద్ధతిలో శాస్త్రోక్తంగా దేవాలయ అర్చకులు ధరూరి సింగరాచార్యులు, రాఘవాచార్యులు, రామానుజా చార్యులు ఆధ్వర్యంలో పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతరం దేవాలయ కమిటి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి అధ్యక్షుడు రాచర్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శి నకిరేకంటి నాగరాజు, కోశాధికారి సోమ అశోక్, సోమ సుమన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వెంపటి సురేష్, బోనగిరి వెంకటేశ్వర్లు, శిలా శంకర్, దంతాల సందీప్, అంతటి వెంకటేష్, వీరవెల్లి రామ్మూర్తి, ఓరుగంటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

చివ్వెంల, మేజర్‌న్యూస్ ః గ్రామాలను అభివృద్ధి పరుచుటకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దేవరం శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ శ్రీనివాస్‌లు అన్నారు. శనివారం మండల పరిధిలోని గుంజలూరు గ్రామంలో ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులు 5లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. దీనిలో భాగంగా పల్లె గ్రామాల మౌలిక వసతుల రూపకల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొనకొండ వీరయ్య, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు అమరారపు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు సుంకరి ఉపేందర్, మాజీ ఉప సర్పంచ్ పెద్ది అంజయ్య, వార్డు మెంబర్ ఐతరాజు రామ్మల్లు, పుల్లయ్య, నాగార్జున, వెంకన్న, సంజీవ, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రైతుభరోసా, రేషన్ కార్డుల

# సర్వేలను పరిశీలించిన అదనపు కలెక్టర్

అడ్డగూడూర్ మేజర్‌న్యూస్ ; రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుబరోసా, రేషన్ కార్డుల,ఇందిరమ్మ ఇండ్ల పథకాలను ప్రతి నిరుపేదకుటుంబానికి అందేలా ఎంపిక చేయాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అధికారులకు సూచించారు. మండలంలొని జానకిపురం,అడ్డగూడూర్ రగామాలలో చేపట్టిన సర్వేలను అకస్మిక తనిఖి చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నిర్దేశించిన గడువు లొనే సర్వేపూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం అధికారులతో సమావేశమై రైతుభరోసా, రేషన్ కార్డుల సర్వేల తీరుకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమ లో తహశీల్దార్, ప్రత్యేక అదికారి క్రిష్ణ,ఎంపిడివో శంకరయ్య, ఏవో పాండురంగా చారి, ఎంపివో ప్రేమలత,ఆర్ఐ ఉపేందర్ తదితరులు పాల్గోన్నారు.

# మానాయికుంట గ్రామంలో ముగిసిన కబడ్డీ క్రీడోత్సవాలు

అడ్డగూరూరు, మేజర్‌న్యూస్ : అడ్డగూడూరు మండలంలోని మానాయికుంట గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సాహు మహరాజ్ యూత్ ఆద్వర్యంలో రాష్ట్రస్థాయి గ్రామీణ ద్వితియ కబడ్డీ క్రీడోత్సవాలు నిర్వహించారు.ఈ క్రీడోత్సవాలలో గెలుపొందిన జట్టుకు ప్రైజ్‌మనీ అందజేశారు. మొదటి బహుమతి నూతనకల్ జట్టుకు 12000,రెండవ బహుమతి రాజుపేట 10000, మూడవ బహుమతి రేపాక 8000గా వివిధ జట్టులకు ప్రైజ్‌మనీ అందజేశారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు, క్రీడాకారులు,గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు.

## రోడ్ల పై జరిగే వాహనాల ప్రమాదాల పై

# ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలి

సూర్యాపేట టౌన్, మేజర్‌న్యూస్ ః రోడ్లపై జరిగే వాహనాల ప్రమాదాలపై ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని జిల్లా రవాణా శాఖ అధికారి జి సురేష్ రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుధాకర్ పీవీసీ కంపెనీ ఎంప్లాయిస్‌కు అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వాహనం నడిపే వ్యక్తితోపాటు పక్కన ఉన్న వ్యక్తి తప్పనిసరిగా సీటు బెల్టు ధరించడం ద్వారా ప్రమాదాలను నివారించుకోవచ్చున్నారు. ముఖ్యంగా గ్రామాల, మండలాలలో వాహనదారులు రోడ్డు దాటేటప్పుడు రోడ్డుకు ఇరువైపులా చూసుకొని రోడ్డు దాటాలని చెప్పారు. ప్రభుత్వం నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పక ఆచరించాలని తెలిపారు. వాహనదారుడు తన వాహనాన్ని పార్కు చేసేటప్పుడు నిర్ధేశిత పార్కింగ్ ప్రదేశంలో ప్రజలకు, ఇతర వాహనాలకు ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ చేయాలని కోరారు. వాహనాల లైట్లను ఎక్కువ కాంతివంతంగా లేకుండా చూసుకోవాలని తెలిపారు. వాహనాలు యూటర్న్ తీసుకునేటప్పుడు ప్రమాదాలను నివారించడానికి సిగ్నల్ ఇస్తూ, ముందు వెనుక చూసుకొని నెమ్మదిగా వెళ్ళాలన్నారు. క్రమం తప్పకుండా కారు మెయింటెనెన్స్ సరిగ్గా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ రవాణా అధికారి జయప్రకాష్‌రెడ్డి, ఏ ఆదిత్య, సహాయ వాహనా అధికారులు పాల్గొన్నారు.

# పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పంచాలి

తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం తక్షణమే అమలు చేయాలి అర్హులైన పేదలందరికి ఇండ్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం తిరుమలగిరి మున్సిపాలిటి పారిదిలొని అనంతారం గ్రామంలొ అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను సిపిఎం పార్టి ఆద్వర్యంలో సందర్శించారు. అనంతరం సిపిఎం పార్టి సీనియర్ నాయకులు కడెం లింగయ్య మాట్లడుతు గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కట్టి పేదలకు పంచుతామని చేప్పి మద్యలోనే వదిలిపెట్టి ప్రజా ధనాన్ని వృదా చేశారని మండిపడ్డారు.ఇప్పుడు ఈ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు గొర్రెలకు, బర్రెలకు, కుక్కలకు, అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మరిందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల హమిలల్లో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టి ఇస్తామని ఇచ్చిన వాగ్దానాలను తక్షణమె అమలు చేయాలని డిమాండ్ చేశారు. సర్వేల పేరుతొ కాలయపాన చేయాడం తగదని, నియోజకవర్గనికి 25 వేల ఇండ్లు అంటే మండలనికి 40ఇండ్లు గ్రామనికి 4,5 ఇండ్లు వచ్చే అవకాశం ఉందని అన్నారు.గత ప్రభుత్వం నిర్లక్ష్యంను దృష్టిలొ పెట్టుకొని ప్రతి గ్రామంలొ అర్హులైన పేదలందరికి 5లక్షల రూపాయలతొ ఇందిరమ్మ ఇండ్లను కాట్టివాలని ప్రభుత్వని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలొ కడారి లింగయ్య, చిత్తలూరి సొమయ్య, లక్ష్మీ, నాగెష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ గీత కార్మికులకు ఇచ్చిన

# హామీలను వెంటనే అమలు చేయాలి

### కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బత్తుల జనార్దన్ గౌడ్



నూతనకల్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కల్లుగీత కార్మికుల కు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బత్తుల జనార్దన్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం కంటే మెరుగైన విధానాలతో 2024 అక్టోబర్ 18న హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి సదస్సులో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గీత వృత్తిలో ప్రమాదాలను నివారించడానికి కాటమయ్య రక్షణ కవచం పేరుతో ప్రభుత్వం అందిస్తున్న సేఫ్టీకిట్టులను త్వరితగతిన అందజేయాలని కోరారు.గౌడ సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు అందించాలని, ప్రమాదం జరిగిన బాధితులకు పెండింగ్ ఎక్స్‌గ్రేషియాను వెంటనే అందించాలన్నారు. ఎన్నికల హామీ ప్రకారం ఎక్స్‌గ్రేషియాను10 లక్షలకు పెంచాలని,వృత్తిలో ప్రమాదాలు జరిగినవారికి టాడి కార్పొరేషన్ నుండి ఇచ్చే సహాయాన్ని నిలిపివేశారని దానిని మరల తప్పక కొనసాగించాలని, వృత్తి పెన్షన్‌ను ఎన్నికల హామీ ప్రకారం 4000 పెంచాలని డిమాండ్ చేశారు. తాటి, ఈత ఉత్పత్తులను పెంచాలని, నెక్లెస్ రోడ్డులోని నీరా కేఫ్ ని టాడి కార్పొరేషన్‌కు అప్పగించాలని, ఏజెన్సీ ఏరియాలలోని సొసైటీలను పునరుద్ధరించాలని, బెల్టు షాపులను నిరోధించాలని, చెట్ల పెంపకానికి సొసైటీకి 5 ఎకరాల చొప్పున భూమి ఇవ్వాలని కోరుతూ ఈనెల 20న రాష్ట్రవ్యాప్తంగా జరిపే నిరసన కార్యక్రమంలో అధిక సంఖ్యలో గీతా కార్మికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నూతనకల్ గౌడ సంఘం అధ్యక్షులు బూడిద మల్లయ్య గౌడ్, కారంగుల వీరభద్రం, నాయకులు మొగుళ్ళ రవి, మొగుళ్ళ శ్రీరాములు, బండపల్లి జలంధర్, చందు, శ్రీను, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# సాగుకు యోగ్యమైన భూములను గుర్తించాలి

### - మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్

రాజాపేట, మేజర్‌న్యూస్ : రైతు భరోసా పథకం కోసం సాగు యోగ్యమయ్యే భూములను గుర్తించాలని మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్ అన్నారు. శనివారం రాజపేట మండలం రేణికుంట గ్రామంలో నిర్వహిస్తున్న సర్వే తీరును ఆయన పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా పథకం కింద వ్యవసాయ యోగ్యం కానీభూములను గుర్తించడం జరుగుతుందని దీనికోసం సోమవారం వరకు సర్వే నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సర్వే పూర్తయిన తర్వాత 21 నుంచి 24 వరకు గ్రామసభలు పెట్టి అర్హులను గుర్తిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దామోదర్, ఎంపీఓ కిషన్, ఆర్ఐ, ఏఈఓ, సర్వేర్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రంథాలయాల అభివృద్ధికి సేవకుడిగా పని చేస్తా




మోత్కూర్, మేజర్‌న్యూస్ : జిల్లాలోని అన్ని గ్రంథాలయాల అభివృద్ధికి ఒక అధికారిగా కాకుండా సేవకుడిగా పని చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎండి అవేస్ ఉర్ రెహమాన్ చిస్తీ అన్నారు. శనివారం గ్రంథాలయాల తనిఖీల్లో భాగంగా మోత్కూర్ శాఖ గ్రంథాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోత్కూర్ శాఖ గ్రంధాలయం అదనపు భవనం అసంపూర్తిగా ఉన్న పై అంతస్తు నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేయిస్తానని, గ్రంథాలయంలో అదనంగా ఫ్యాన్లు, ఎల్ఈడి లైట్స్ ఈ వారంలోగా ఏర్పాటు చేయించనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మందుల సామేల్ ఆదేశానుసారం మోత్కూర్ గ్రంథాలయ అభివృద్ధికి ఎల్లవేళలా తన వంతుగా కృషి చేయనున్నట్లు తెలిపారు. ఆన్ డిమాండ్ రిజిస్టర్‌ను ఏర్పాటు చేసి పాఠకులకు కావలసిన పుస్తకాలు, స్టడీ మెటీరియల్ తెప్పించడంతో పాటు, పాఠకులకు ఇబ్బంది కలగకుండా సౌకర్యాలను కూడా ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కంప్యూటర్, సోషల్ మీడియా ప్రభావం ఎక్కువ ఉన్న తరుణంలో కూడా గ్రంథాలయ ప్రాముఖ్యత తగ్గలేదన్నారు. టాయిలెట్స్, ఫర్నిచర్ తదితర మౌలిక సౌకర్యాలను కల్పించనున్నట్లు తెలిపారు. అనధికారికంగా గ్రంథాలయ అభివృద్ధికి కమిటీలు వేసుకోవచ్చన్నారు. గ్రంథాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గ్రంథాలయ ఆవరణలో ఉన్న మిషన్ భగీరథ పైపులను తీయించాలని గ్రంథాలయ ఇన్ ఛార్జ్ సిహెచ్ బాబుచారికి సూచించారు. ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. గ్రంధాలయ పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రెటరీ సుధీర్, ఇంచార్జి గ్రంథ పాలకుడు మధుసూదన్ రెడ్డి, జిల్లా రెడ్ క్రాస్ సంస్థ అధ్యక్షులు డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, నాయకులు పైళ్ళసోమిరెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, స్వామి రాయుడు, బయ్యని రాజు, ఎండి సమీర్, పి.బిక్షం, ఎం.నగేష్, సిహెచ్.అంజయ్య, జె.నర్సయ్య, యాదగిరి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెడికల్ క్యాంపు

### - రెవరెండ్ జాన్ ప్రసాద్



భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం పెంచికల్ పహాడ్ గ్రామం లో రెవరెండ్ జాన్ ప్రసాద్ పాస్టర్ ఆధ్వర్యంలో బెతిస్తా చర్చ్, హెూప్ హెూప్ మెరిస్ వారి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ ఉచిత మెడికల్ క్యాంపుకు ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ ఎల్లయ్య, గ్రామ పెద్దలు యాదయ్య, డాక్టర్స్ రిబికా ప్రియదర్శిని, బృందము, పాస్టర్ విక్టర్, పాస్టర్ జాన్సన్, పాస్టర్ డానియల్ సంపత్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామంలోని పేద ప్రజలకు ఆరోగ్యం అందించాలన్న ఉద్దేశంతో, దేవుని సహకారముతో ఈ మెడికల్ క్యాంపును నిర్వహిస్తున్నామని, అందుకు గ్రామంలోని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాబోయే రోజులలో మరిన్ని ఉచిత మెడికల్ క్యాంపులను నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం ఎల్లయ్య మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచిత మెడికల్ క్యాంపు ను నిర్వహిస్తున్న పాస్టర్ జాన్ ప్రసాద్ కు, అందుకు సహకరిస్తున్న వారి బృందానికి గ్రామం తరపున ధన్యవాదాలు తెలిపినారు. ఈ ఉచిత మెడికల్ క్యాంపులో వందమందికి పైగా మెడిసిన్ ఇచ్చారు.చాలా అద్భుతంగా ప్రోగ్రామ్ జరిగింది. అనేక మందికి మేలుకారంగా జరిగిందని తెలిపారు.

# ప్రభుత్వ ఇంటర్ విద్య బలోపేతానికి వినూత్న చర్యలు




మోత్కూర్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ ఇంటర్ విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ కృష్ణ ఆదిత్య సారథ్యంలో వినూత్న చర్యలు చేపట్టడం జరుగుతుందని ఇంటర్మీడియట్ బోర్డు జాయింట్ సెక్రెటరీ భీమ్ సింగ్ తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకుగాను 90 రోజుల పాఠ్యాంశ ప్రణాళిక అమలు తీరు పరిశీలనలో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి ప్రభ జస్టిస్ అధ్యక్షతన అధ్యాపకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి చర్చించారు. అనుభవం, నైపుణ్యం కలిగినటువంటి లెక్చరర్లు కళాశాలలో ఉన్నారని వారి సూచనలను, సలహాలను పాటించి ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. మారుమూల ప్రాంతంలో కళాశాలకు విద్యార్థులు రావడానికి ప్రధానంగా రవాణా సౌకర్యాల కొరత ఉందని వచ్చే విద్యా సంవత్సరంలో అలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా చర్యలు గైకొంటున్నట్లు, అలాగే ఇంటర్మీడియట్ స్థాయిలో మధ్యాహ్నం భోజన పథకం అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలను నివేదించడం జరిగిందన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యను అభ్యసించిన వారు, చదువుపై శ్రద్ధ చూపినవారు కార్పొరేట్ కళాశాలలో చదువుకున్న విద్యార్థులకు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధించిన దాఖలాలు ఉన్నాయని, ఆ విధంగా ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు సన్నద్ధం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# బడి బయటి పిల్లల సర్వే నిర్వహణ



నూతనకల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లచే 6 నుండి 14 సంవత్సరాల వయసు గల బడి బయటి పిల్లల సర్వేను మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పెదనెమిల కాంప్లెక్స్ లలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోనీ వడ్డెర బజారులో ఇద్దరు పిల్లల పేర్లు బడిలో నమోదు కాలేదని గుర్తించినట్లు వారు తెలిపారు. ఈ సర్వేలో సిఆర్పిలు బొడ్డుపల్లి జానకి రాములు, వీరస్వామి, రవీందర్‌లు పాల్గొన్నారు.

# పేదలకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

మోత్కూర్, మేజర్‌న్యూస్ : పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు పనిచేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పనకబండ గ్రామంలో నిర్వహిస్తున్న రైతు భరోసా, రేషన్ కార్డుల సర్వే ప్రక్రియను అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి సందర్శించి పరిశీలించారు. ఆయన వెంట మండల ప్రత్యేక అధికారి పి.యాదయ్య, తహశీల్దార్ రాంప్రసాద్, ఏవో కీర్తి తదితరులు ఉన్నారు.

